VISALAANDHRA Phone 3301

ఉదయం

Regd No; H 203

విశాలాంధ్ర

702731

సంపుటి 18, సంచిక 33] విజయవాడ 1—6—1968 శనివారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచి 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 51-00
6 నెలలకు	రు. 22-00	....	రు. 25-50
3 నెలలకు	రు. 11-25	....	రు. 12-75
నెలకు	రు. 3-75	....	రు. 4-25

హోటల్ గంధర్వ

బీ సెంట్ రోడ్ - విజయవాడ - 2

బ్రాహ్మణ కాఫీ, ఫలహారశాల—

నేడే ప్రారంభం

హోటల్ గౌరీశంకర్ వారిచే నడపబడుచున్నది

ఇందులోని మిలటరీ భోజన హోటల్ "గౌరీశంకర్"

మేడపైకి పూర్తిగా మార్చబడినది

డిగోల్ ఎత్తుగడలకు యూరప్‌లో అసమ్మతి వ్యాప్తి

ఫ్రెంచి ప్రజా పోరాటంపట్ల సంఘీభావంగా ఇటలీలో ప్రదర్శనలు

కమ్యూనిస్టు, ప్రొలిటేరియన్ సోషలిస్టు పార్టీలు యిచ్చిన పిలుపు పర్యవసానంగా

ఇటలీ రేవుల్లో కార్మికుల చేనాకల బహిష్కరణ

విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల తిష్ట

పారిస్, మే 31

గాలిస్టు నియంతృత్వానికి వ్యతిరేకంగా ఫ్రాన్స్ కార్మిక వర్గం సాగిస్తున్న పోరాటంపట్ల సంఘీభావ సూచకంగా దేశ వ్యాపిత ప్రదర్శనలకు ఇటలీ కమ్యూనిస్టుపార్టీ పిలుపు యిచ్చింది. అప్పుడే రోమ్‌లో విద్యార్థుల ప్రదర్శనల పెద్ద ఎత్తున ప్రారంభం అయినాయి. కమ్యూనిస్టుపార్టీ ప్రకటనను ప్రొలిటేరియన్ సోషలిస్టు పార్టీ బలపరుస్తూ ప్రకటించింది.

తమ లక్ష్యం నెరవేరేవరకు, కార్మికవర్గం, మేధావులతో కలిసి పోరాటం కొనసాగిస్తామని ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ప్రకటించింది.

దేశ పరిస్థితి గురించి కేంద్ర కమిటీ కార్మికులు తిరస్కరించారు.

తర్వాతి ఆనంతరం పార్టీ పథాన కార్యదర్శి చర్చలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ "ఒకవ్యక్తి ప్రాతిపదికమీదనాక" "కార్యక్రమం ఆధారంగా" వామపక్ష ప్రభుత్వం దేశంలో ఏర్పడాలని ఆయన అన్నారు.

ఈ లక్ష్యసాధనకు కార్మికులు మేధావులు జరుపుతున్న పోరాటంతోపాటు, కమ్యూనిస్టుపార్టీ సర్వశక్తితో పోరాడుతుందని హెచ్చరించారు.

ఇటలీ పార్టీ సంఘీభావం

గాలిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫ్రాన్స్ కార్మికవర్గం సాగిస్తున్న పోరాటానికి సంఘీభావ సూచకంగా దేశమంతటా ప్రదర్శనలు, సమ్మెలు జరపవలసిందిగా ఇటలీ కమ్యూనిస్టుపార్టీ తమ దేశ ప్రజలకు పిలుపు యిచ్చింది.

యూరప్ కమ్యూనిస్టుపార్టీలలో రెండవ పెద్ద పార్టీయైన ఇటలీ కమ్యూనిస్టుపార్టీ యిచ్చిన ఈపిలుపువల్ల ఇటలీ దేశార్థికవ్యవస్థ కూడా తాడుమీద కావచునని పరిశీలకులు భావిస్తున్నారు.

ఫ్రాన్స్ రేవులనుంచి వచ్చిన ఓడల నుంచి సరుకులు దింపడానికి ఇటలీ రేవు కార్మికులు తిరస్కరించారు.

రోమ్‌లో విద్యార్థుల ప్రదర్శనలు

ఇటలీ కార్మికులకంటాటు అతివాదపక్ష విద్యార్థులు ఈ రోజు రోమ్‌లో ప్రర్యాండ మయిన ప్రదర్శన ప్రారంభించారు. దేశంలోని అనేక విశ్వవిద్యాలయాలను విద్యార్థులు

(మిగతా 2 వ పేజీలో)

ఫ్రాన్స్‌లో పార్లమెంటు రద్దు

డిగోల్ ఉత్తర్వు

పారిస్, మే 30

ఫ్రెంచి జాతీయ అసెంబ్లీని రద్దుచేస్తూ అధ్యక్షుడు జనరల్ డిగోల్ నేడు ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికలు జరుపుతామని, జనవాక్య సేకరణను వాయిదా వేస్తున్నట్లు చెప్పారు.

తాను రాజీనామా చేయబోవటలేదని ప్రధాని జార్జిస్ పాంపిడో అధికారంలోనే వుంటారని దేశ ప్రజల నుద్దేశించి నేటి రాత్రి రేడియో ప్రసంగంలో చెప్పారు.

జూన్ 16 న జరుపవలసి వున్న జన వాక్యసేకరణను వాయిదా వేశారు.

సార్వత్రిక ఎన్నికలు ముగిసే వరకు ప్రధాని పాంపిడో ప్రభుత్వం అధికారంలో వుండుతుందని చెప్పారు.

జాతీయ రాజ్యాంగం నిర్ణయించిన కాలంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. జాతీయ అసెంబ్లీ రద్దుఅయిన తరువాత 20 లేక 40 రోజుల్లో ఎన్నికలు జరగాలి.

ప్రస్తుత పరిస్థితి జనవాక్య సేకరణను జరుపడాన్ని బాహాటంగా విరోధిస్తుందని డిగోల్ అన్నాడు.

జాతీయ సంక్షోభం ఇలాగే కొనసాగితే అత్యవసర అధికారాలను గైకొంటానని తెలిపారాయన.

ఈ బలప్రయోగ పరిస్థితి కొనసాగితే శాంతి భద్రతల రక్షణకు ఎన్నికలు కాకుండా ఇతర పద్ధతులు తీసుకుంటానన్నాడు

రాజ్యాంగంలోని నిబంధన ప్రకారం రాజ్యాంగ బద్ధ ప్రభుత్వానికి అంతరాయం ఏర్పడినప్పుడు దేశ అధ్యక్షుడు ప్రధానికి సంప్రదించిన తరువాత పరిస్థితుల తన గుణ్యంగా తర్వాత తీసుకొనే అధికారాలను డిగోల్ తీసుకోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

తన ప్రభుత్వానికి ప్రమాదకరమైన పారిశ్రామిక, రాజకీయ అశాంతిని తొలగించేందుకు పథకం తయారు చేసుకొని వచ్చిన తరువాత డిగోల్ 6 నిమిషాలపాటు రేడియోలో ప్రసంగించారు.

అంతకుముందు 45 నిమిషాలపాటు జరిగిన మంత్రివర్గ సమావేశంలో తన పథకాలను డిగోల్ వివరించారు. సమావేశం తరువాత ప్రభుత్వంలో మార్పులు వుంటాయని మంత్రులు తెలిపారు.

బి. ఐ. సి. కి రు.1 కోటి నష్టం

న్యూఢిల్లీ, మే 31

గత పార్లమెంటు సమావేశంలో తీవ్ర తర్జనభర్జనలు సంధించిన బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ (బి. ఐ. సి)కు గత సంవత్సరం ఒక కోటి రూపాయలకుపైగా నష్టం వచ్చిందని తెలియవచ్చింది.

ఈ సమాచారం ఇటీవల కార్పొరేషన్ డైరెక్టర్లబోర్డు సమావేశంలో వెల్లడైంది.

గుత్తపెట్టుబడిదారుల విచారణ కమిషన్ నివేదికలో ప్రముఖంగా వస్తున్న ఈ కంపెనీ గత రెండు సంవత్సరాలలో బాగా నష్టపోయింది.

1930 లో మొదలాయాలు పొందిన ఈ కంపెనీ లాభాలు అత్యధికంగా ఒకే సంవత్సరంలో రెండువేలకు పడిపోయింది.

జాతీయ పరిశ్రమలతోనాటు అన్ని వాణిజ్య రంగంలో పెట్టుబడులున్న ఈ సంస్థ ఎస్. ఐ. సి. కి 18.67 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 22.21 శాతం, ఐ. డి. బి. యా గ్రూపునకు 41 శాతం వాటాలున్నాయి.

దేశ భాషలకు ఉమ్మడి లిపి ఆవశ్యకత

తెలుగు రచయితల మహాసభను ప్రారంభిస్తూ శ్రీవి. కె. ఆర్. వి. రావు సూచన

హైదరాబాద్, మే 31

భారతీయ భాషలకు ఒక ఉమ్మడి లిపిని పెంపొందించాలి. వివిధ భాషల్లోని సామాజిక గ్రంథాలను యితర భాషల్లోకి అనువదించేయాలి. ఈ పద్ధతులు కాకపోతే నష్టమే తప్ప ఎంతైనా దోహదం చేస్తాయి అని కేంద్రమంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు నేటి సాయంత్రం యిక్కడ జరగ అఖిల భారత తెలుగు రచయితల మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు.

మంత్రి శ్రీ వెలిగళ్ళ సత్యనారాయణరావు నేటి కవిత్వం వరవడి సంతరించాలని ఆవిష్కరించారు.

ఆంధ్ర సంస్కృత కళాశాల శ్రీ కొండా లక్ష్మణ్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు.

జంషెడ్‌పూర్‌లో 3 వేల మంది కార్మికుల సమ్మె

జంషెడ్‌పూర్, మే 31

మేనేజిమెంటుతో 1967 నాటను సమస్యపై ఏర్పడిన వివాదం కారణంగా, జంషెడ్‌పూర్‌లో ఇండియన్ ట్యూబ్ కంపెనీ కార్మికులు 3 వేలమంది నేడు లాంఛనసమ్మె జరిపారు.

1967 సంవత్సరానికి 14 శాతం బోనస్ యిస్తామని మేనేజిమెంటు ప్రకటించింది. క్రితం సంవత్సరం యివ్వని 20 శాతం బోనస్ యివ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నట్లు తెలియవస్తున్నది.

వియత్నాం యుద్ధం ఆగితే ఆసియాలో సహకారావకాశం

కౌలాలంపూర్‌లో ఇందిరాగాంధి ఉద్ఘాటన

కౌలాలంపూర్, మే 30

వియత్నాం యుద్ధం ఆగిపోతే, ఆగ్నేయాసియాలో వివిధ దేశాలమధ్య పరస్పర సహకారానికి "ఆత్యంత అనుకూల వాతావరణం" ఏర్పడుతుందని ప్రధాని ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు.

ఈ ప్రాంతంలో పైవిధ కూటాలు ఇతరత్రా అందరూ ప్రతిపాదించాలని ఏర్పడి ప్రస్తుతం యుద్ధవాతావరణం ఏర్పడ కోరారు.

వియత్నాంపై యుద్ధం కట్టిపెట్టుడి

జపాన్ విద్యార్థుల శంఖారావం; పలునగరాలలో ప్రదర్శనలు

టోక్యో, మే 31

వియత్నాం యుద్ధాన్ని తక్షణం అంతమొందించాలని డిమాండు చేస్తూ, నిన్న జపాన్‌లోని పది నగరాలలో జరుగుతున్న పక్ష విద్యార్థులు ప్రదర్శనలు గావించారు.

రాజధాని టోక్యోలో 39 మందిని, యితర చోట్ల మరో ఏడుగురు విద్యార్థులనూ పోలీసులు అరెస్టు చేసినారు. తమ విధి నిర్వహణకు అడ్డుపడ్డారని పోలీసులు వారిపై కేసులు పెట్టారు.

టోక్యో విద్యార్థులు తమ ప్రదర్శనను అడ్డగించినప్పుడు పోలీసులతో ఘర్షణపడ్డారు. విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యాలయముముందు 750 మంది విద్యార్థులు కొన్ని గంటల సేపు బైఠాయింపు జరిగారు.

ప్రదర్శనల అనంతరం విద్యార్థులు ఒక పథకపరిచి ప్రైంచి, పశ్చిమ జర్మనీ విద్యార్థులు యితరుల విద్యార్థులు యితరుల పోరాటాలను అభినందిస్తూ సంఘీభావం గావించారు.

చెర్యాల గ్రామంలో హరిజనుని హత్య

భూస్వాములు తాత్కాలికం; పోలీసుల తాత్సారం

హైదరాబాద్, మే 31

వరంగల్ జిల్లా, జన్నారం తాలూకాకు చెందిన చెర్యాల గ్రామంలో తండా నారాయణ అనేఒక హరిజనుణ్ణి భూస్వాములు అత్యంత ఘాతుకంగా చిత్రవధచేసి, ప్రాణాలు బలిగొన్న మరో దారుణ ఉదంతం నేడిక్కడ వెల్లడైంది.

రిపబ్లికన్ పార్టీ శాసనసభ్యురాలు శ్రీమతి కె. ఈశ్వరీబాయి వారి పార్టీకి చెందిన మరో మాజీ శాసనసభ్యుడు శ్రీ వీరాస్వామి ఆ గ్రామాన్ని స్వయంగా సందర్శించి, ప్రత్యక్ష పరిశీలన జరిపి యీ దిగువ సమాచారాన్ని తెలియజేశారు.

ఈనెల 18 వ తేదీ రాత్రి తండా నారాయణ అనే హరిజనుణ్ణి, ఆ గ్రామానికి చెందిన తుంగారాములస్వామి అనే భూస్వామి అలు కిష్టయ్య అనే అతడు కలిసి (అలు గ్రామానికి చెందినవు గాబట్టియేమో) గొడ్డలితో నరికి హత్యచేశారు.

పూర్వరంగం

మృతుడైన నారాయణ కొన్నిసంవత్సరాల క్రితం తన భూమిని తుంగారామస్వామివద్ద తనఖా పెట్టి అప్పుపుచ్చుకున్నట్లు తెలుస్తున్నది. ఆ తరువాత అతడు జీతనోపాధికోసం గ్రామం విడిచి వెళ్ళాడు. నిన్నటిదాకా వుండుచిన్న చిన్న తగాదాలు లేకుండా కొంతడబ్బు గడిచినమీద 1967 సెప్టెంబరులో స్వగ్రామానికి తిరిగివచ్చాడు. భూస్వామి రుణం చెల్లించి, తన భూమిని విడుదల చేయ

(మిగతా 2 వ పేజీలో)

నడదెబ్బకు 88 మంది పిల్లల వృత్తి

మెక్సికోలో

మెక్సికో, మే 31

నడగాడ్పులకు ఉత్తర మెక్సికోలో 88 మంది పిల్లలు మరణించారని నేడు ఇక్కడ వైద్య అధికారులు ప్రకటించారు.

ఇంకా నడదెబ్బకు గురైనవి 300 మంది పిల్లలు అనుమతులో చికిత్సపొందుతున్నారు.

వచ్చే 48 గంటలలో వర్షం పడనిచో మృతుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయే ప్రమాదమున్నదని డాక్టర్లు అంటున్నారు.

రాజధానిలో పార్టీనిధి వసూళ్లు: పార్టీ కార్యకర్తల పోటాపోటీ

హైదరాబాద్, మే 31

హైదరాబాద్‌నగర కమ్యూనిస్టు సమితి నిర్ణయించిన 25 వేల పార్టీనిధి సేకరణకు కార్యకర్తలు, నమ్మకులు పరస్పరం పోటీపడి కృషి చేస్తున్నారు.

శ్రీయుతులు పై. వెంకటేశ్వరరావు, ప్రతాపరెడ్డి యిప్పటికే తాము తీసుకున్న కోటాను మించిపోయారు. రు. 3012 ల మొత్తం వసూలుచేశారు.

ఆదర్శప్రాయమైన వీరికీక్ష కృషి కార్యకర్తల నందరినీ ఎంతో ఉత్తేజపరుస్తూవుంది జూన్ ఒకటవ తేదీనుంచి 15 వ తేదీ వరకు యీవిధి వసూళ్ళకార్యక్రమం జరగాలని నిర్ణయించబడి వుండగా, అలక్ష్యాన్ని చాలా ముందుగానే పూర్తి చేయగలనని గడువు ముగిసేలోగా రు 25 వేల నిధి లక్ష్యాన్ని దాటిపోగలమని కార్యకర్తలు అంటున్నారు

వియత్నాం శాంతి చర్చలు

తిరిగి బుధవారం నాటికి వాయిదా

పారిస్, మే 31

అమెరికా, ఉత్తర వియత్నాం ప్రతినిధుల మధ్య 8 వ దఫా శాంతి చర్చల సమావేశం నేడిక్కడ తిరిగి ప్రారంభమైంది.

వరాదవసంలోకి ప్రవేశిస్తూ ఉభయ దేశాల ప్రతినిధి వర్గాల నాయకులు హుషారుగా కన్పించారు. పత్రికల ఫోటోగ్రాఫర్లు వారి చిత్రాలు తీసుకున్న తరువాత వారు సభా మందిరంలోకి వెళ్ళిపోయారు.

కొద్దిపేపు సంభాషణల అనంతరం తిరిగి బుధవారం నాడు సమావేశం కావాలని నిర్ణయించుకొని యిరువైపుల వారూ నేటి సమావేశాన్ని ముగించుకొని వెళ్ళిపోయారు.

మన విద్యా విధానం తీరు

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డా॥ కొఠారి ప్రసంగం

వాల్తేరు, మే 31

"కొద్దిపాటి తరువుమన్నగాను పట్టిలు విడిచి పట్టణాలకు ఎగబడుతున్నారు. ఉన్నత విద్యారికులేమో దేశాన్నే విడిచివెళి పరదేశాలకు తరలి పోతున్నారు" అని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు శ్రీ డి. యస్. కొఠారి నేడిక్కడ మన దేశంలో విద్యావంతులకూ, సామాన్య గ్రామీణ ప్రజానీకానికి మధ్య పెరిగిపోతున్న అఖాతంతీరును వర్ణించారు.

శ్రీ కొఠారి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డాక్టర్ వి. యస్. కృష్ణ స్మారకపు న్యాసంగావిస్తూ యీ వ్యాఖ్యలు గావించారు.

విశ్వవిద్యాలయాలలో విద్యార్థులు సంగావించినవారు, పాశ్చాత్య జీవితపద్ధతులను అనుకరిస్తూ గ్రామీణ జీవితానికి దూరమౌతున్నారు. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన అన్నారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 31

విజయవాడలో నేటి మధ్యాహ్నం 3½ గంటలకు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 115 ఫారన్‌హీట్ డిగ్రీలు

సిగ్నల్‌ను పాటించనందున జరిగిన దుర్ఘటన

రేణిగుంట ప్రమాదంపై రైల్వేశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, మే 30

రేణిగుంటలో ఈనెల 28 వ తేదీన సంభవించిన రైలు ప్రమాదం, గూడ్సుబండి డ్రైవరు సిగ్నల్ నియమాలను పాటించనందువల్లనే సంభవించిందని నేడు రైల్వే మంత్రిత్వశాఖ ప్రకటించింది. ప్రమాదం సంభవించిన తరువాత మెడికల్ ఆఫీసర్ గూడ్సు డ్రైవర్‌ను పరీక్షించి సారాయి మైకంలో ఉన్నాడని నిర్ధారణ చేశారు.

ఇది అధిక క్రమవల్ల సంభవించిన ప్రమాదం కాదని, గూడ్సు డ్రైవరు అంతకు ముందే 24 గంటల విశ్రాంతి పొందాడని, ఆ డ్రైవరు డ్యూటీలోకి వచ్చిన 4½ గంటల తరువాత ఈ ప్రమాదం జరిగిందని ఆ ప్రకటన పేర్కొన్నది.

గత డిసెంబరులో ఇదే డ్రైవరు నడిపిన బండి రేణిగుంట కడపల మధ్య ఒక స్టేషన్‌లో ఇరుక పట్టాలపై దూసుకపోయి పట్టాలు తప్పినట్లు తెలియవచ్చింది.

రాష్ట్రగవర్నర్ పరామర్శ

తిరుపతి, మే 30

రేణిగుంట రైలు ప్రమాదంలో గాయపడి ఇక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర గవర్నర్ శ్రీ కం దూరాయ్ నేడు పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.

వారి తలిదండ్రులు జాడ తెలియరాలేదు. బహుశా వారు ప్రమాదంలో మరణించి ఉంటారని అనుమానిస్తున్నారు. ఈ వార్తను వార్తా పత్రికలలో ప్రకటించాలని జిల్లా కలెక్టరును గవర్నర్ ఆదేశించారు. గాయపడినవారి సంఖ్య సుమారు 700 అని గవర్నర్ కలెక్టరుకు అందజేశారు.

హిందుస్తాన్ స్టీల్ కొత్త ఛైర్మన్

న్యూఢిల్లీ, మే 31

హిందుస్తాన్ స్టీల్ కార్పొరేషన్‌లిమిటెడ్ కొత్త ఛైర్మన్‌గా శ్రీ కె. డి. చాంగ్ నియమితులయ్యారు. ఆయన యిప్పటికు ఆహార కార్పొరేషన్ ఛైర్మన్‌గా వుండేవారు.

రాష్ట్ర శాసనసభ షష్ఠాకాల సమావేశం

హైదరాబాద్, మే 31

రాష్ట్ర శాసన సభ షష్ఠాకాల సమావేశం జూలై నెల 25వ తేదీన ప్రారంభమౌతుందని, శాసన మండలి సమావేశం జూలై నెల 10 నుంచి మొదలౌతుందని నేడు ఇక్కడ అధికారముతంగా ప్రకటించబడింది.

సుందరకాండ నవలతో సమర్పణము

గోవులగోపన్న

రాజ్యం పాండవప్రసన్నకుమార్ చిత్రం

తప్పక చూడండి!

రాజశ్రీ

వెలువడింది

ప్రతిభ

7-6-68

నవలలు

పోల్కంపల్లి శాంతాదేవి

పెద్దిభొట్ల సుబ్బరామయ్య

కథలు

ద్విపేదుల సోమనాథశాస్త్రి

శివం. మాగ్జిం గోర్కి

అందే గోపాలకృష్ణమూర్తి

సచిత్ర వారపత్రిక

ముప్పాళ రంగనాయకమ్మగారి

జాబులు - జవాబులు

యింకా ... సామెతలు - ఆమెతలు,

కొత్త అచ్చులో పాత కథ వగైరా

14—6—68 నుంచి

ఆత్రేయగారి

'మరపు-వయసు'

(నాటకం)

21—6—68 నుంచి

బలివాడ కాంతారావుగారి

మన్నుతిన్నమనిషి

(సీరియల్)

కె. సి. కెనాల్ ఆయకట్టుపై అభివృద్ధి తీర్మా విధింపు అక్రమం

ప్రదేశ్ రైతు మహాసభలో తీర్మానం

సర్వోత్తమనగర్ (ఆళ్ళగడ్డ), మే 28 కరువు నివారణ పనుల్కింద పునర్నిర్మించిన కె. సి. కెనాల్ ఆయకట్టుపై అభివృద్ధి పేటి తీర్మా విధించడం అక్రమం. ఒక దేశ ప్రభుత్వం ఆ దుస్థితలంపును విస్తారాడక పోతే. కె సి. కెనాల్ ఆయకట్టు గ్రామాలన్ని కూడా పోరాట కేంద్రాలుగా మారిపోయి ప్రభుత్వానికి తగు జవాబు యివ్వగలరని" కే ఆంధ్ర ప్రదేశ్ రైతు మహాసభల కె. సి కెనాల్ క్రింద అభివృద్ధి పన్ను విధింపుఅక్రమమని అట్టి పన్ను విధింపు కూడదనే తీర్మానాన్ని శ్రీ వై. స్వామిరెడ్డి ప్రతిపాదిస్తూ పేర్కొన్నాడు.

ఆయన యింకా యిలా అన్నాడు:

"ఈ ప్రాజెక్టు పాచువల ఎడమ క్రింద నిర్మించలేదు. 1953 సంవత్సరం వరకు లక్షి ఎకరాలు యీకాలువ క్రింద సాగయ్యేవి. 1953.54 లో కరువునుండి 4 కోట్ల రూపాయలు వెచ్చించి, ఆ ప్రాంత ప్రజల కరువునుండి విముక్తి అయ్యేందుకు యీ కాలువను పునర్నిర్మించాం.

అప్పటికి కూడా భోస్లా కమిటీ 6 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించునట్లు కాలువ పునర్నిర్మించాలని సూచిస్తే మూడు వేల క్యూసెక్కుల నీరు ప్రవహించునట్లు మాత్రమే కాలువను రూపొందించాడు. ఇందులో చాలదోషం జరిగింది. అంతేగాక లోకలైజేషన్ కూడా 1953.54 లో చేశాడు. ఇప్పటికే రైతు ఎకరాకు పన్ను రు. 33 కడుతున్నాడు. కాలువకు నీరు రాకుండా, పైర్లు ఎండిపోయినా యీ పన్ను చెల్లిస్తున్నాడు, అధికారవర్గానికి లంచం యివ్వనిదే నీరు వదలకపోవడం సర్వసాధారణమైంది. అభివృద్ధి పన్ను యివ్వమని రైతాంగమంతా పోరాటానికి తయారౌతూవుంది. ఈ పోరాటాన్ని ఒక్కటి యీ ప్రాంతపు రైతాంగమే నిర్వహించలేదు. కాగ, రాష్ట్ర వ్యాపితంగా రైతు వుద్యమం అవసరం. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ కొద్ది సవరణలతో శ్రీ జె. వెంకట్రామరెడ్డి ప్రసంగించిన అనంతరం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

కరువు పరిస్థితి

"నిరంతరం కరువుకాటకాలతో అలమటిస్తున్న రాయలసీమ ప్రజలు కరువునుండి విముక్తి చెందేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఎత్తకాలను పరిశీలిస్తే రాయలసీమలో కరువు శాశ్వతం చేసేందుకే ప్రభుత్వం తలపడినట్లు తోస్తూంది"అని రాయలసీమలో శాశ్వత క్షామనివారణ అనే తీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ బదుకల్లు నారాయణ విమర్శించాడు.

రాయలసీమలో క్షామ నివారణకు అనంతపురంలో సభ జరిగితే, అందుకు ప్రతిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి దక్షిణాది రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం పేరుతో దొంగాటకం ఆడి ప్రజల కళ్ళనిప్పుతుడిచేందుకు ప్రయత్నించాడు.

40 నుండి 70 అడుగుల లోతుగల బావులున్న రాయలసీమలో రైతు కరెంటు మోటారు పెట్టుకోవాలంటే ప్రభుత్వానికి అడ్వాన్సు చెల్లించడం సాధ్యమేనా? రాయలసీమలో కరువు నివారణకు నిర్మించే సత్వర కాలువ రైతాంగం అడ్వాన్సుగా పైకం చెల్లించాలని ప్రభుత్వం మరుక విధింపజేయడం రాయలసీమలో కాశ్వతంగా కరువును సుస్థాపితం చేయడం తప్పనిపించదు.

విజ్ఞప్తులు - రాయబారాలు వలన ఈ ప్రభుత్వం ఇక తన దుష్టమార్గాన్ని విడనాడదు. మనం ఆందోళన ప్రారంభించాలి. ఈ ప్రభుత్వాన్ని నిలవేసి శాశ్వత క్షామ నివారణ ఎత్తకాన్ని సాధించాలి" అని ఆయన అన్నాడు.

ఈ తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ పూల సుబ్బయ్య యిలా అన్నాడు:

భారతదేశంలోని కరువు నూటికి 80వంతులు ఆంధ్రలోనే వుందనీ, ఆంధ్రలో ప్రధానంగా రాయలసీమలో ఇది నెలకొని వుందని ప్రభుత్వమే అంగీకరించింది. రాయలసీమలో కూటి కరువేకాదు, నీటికరువుకూడా ప్రబలంగావుంది. ప్రధానంగా కర్నూలుజిల్లా ఆలూరు తాలూకాలో నీటికొరకు ప్రజలు అలాడిపోతున్నారు.

దక్షిణాది రాష్ట్రాలలో కరువు నివారణకు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం యూరాంధించిన 100 కోట్లు పథకం 10 కోట్లకు దిగి.అఖరుకు 10 లక్షలకు దిగి పోయింది.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కదిలి రాయలసీమలో క్షామ నివారణకు తగు చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష చర్య తప్పదని హెచ్చరిస్తున్నాను.

తెలంగాణా ప్రాంతీయ సంఘ సమావేశం, రాయలసీమ క్షామనివారణకు చట్టబద్ధమైన అధికారాలుగల ఒక బోర్డునుఏర్పర్చాలని కోరుతున్నాను, అంతేగాక శ్రీశైలం ప్రాజెక్టును కేవలం విద్యుత్ప్రకాశానికేగాకుండా ఇరిగేషన్ సౌకర్యాలకు కూడా ఉపయోగంగా నిర్మించి సకలార్థ ప్రాజెక్టుగా రూపొందించాలని కోరుతున్నాను.

ఈ తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీ వై. ఈశ్వరరెడ్డి ప్రసంగిస్తూ కేంద్రంలో వుండే వరప్రసాదిగా ముంపుపోస్తులాగే - కరువునివారణ బోస్టు కూడా ఒకటి ఏర్పరచబడాలని కోరినాడు.

ప్రకృతి వైపరీత్యాలకు గురిఅయి - కరువులతో మసుతున్న ప్రజల బాధను తీర్చేందుకు ప్రత్యేకదృష్టి అవసరమని కూడా ఆయన అన్నాడు.

శ్రీ గడ్డెల మల్లారెడ్డి తీర్మానంపై ప్రసంగిస్తూ.దేశంలోవున్న కరువు వివిధ తరహాలకు చెందినదైనా రాయలసీమలోవున్న కరువు మాత్రం శాశ్వతమైనదని అన్నాడు.

ఈ తీర్మానంపై శ్రీయుతులు దండ్ల కాంత నాయుడు (అనంతపురంజిల్లా) పిల్లల్మర్రి వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

తర్వాత తీర్మానం కొద్దిపాటి సవరణలతో ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

దుగ్గిరాల పరుపు కార్మిక పోరాటం

యజమానుల మొండివైఖరి

దుగ్గిరాల, మే 30

గత ఆరు రోజులుగా శాంతియుత పోరాటం సాగిస్తున్న దుగ్గిరాల పరుపు కార్మికులలో 50 మందిని పోలీసువారు నిన్న ఉదయం 9 గంటలకు నిర్బంధించారు. అయితే రాత్రి 8 గంటలకు విడుదల చేశారు.

పరిస్థితులను పరిశీలించే నిమిత్తం ఆర్. డి. ఓ. నిన్న, నేడూ దుగ్గిరాల వచ్చారు.

రాజీకి ప్రయత్నిస్తున్న పెద్దలు, యాజమాన్యం వహిస్తున్న మొండివైఖరి పట్ల తమ ఆగ్రహతను వెల్లడిస్తున్నారు.

ఏడి ఏమైనా తమ డిమాండ్లను సాధించే వరకు శాంతియుత పోరాటాన్ని వదలరాదని పరుపు కార్మికులు స్థిరనిశ్చయులై యున్నారు. కాకాని నూలుమిల్లు వర్కర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి మల్లిఖార్జునరావు దుగ్గిరాలవచ్చి పరుపు కార్మికుల పోరాటానికి తమ యూనియన్ సభ్యుల అండదండలుంటాయని తమ యూనియన్ తరపున సంఘీభావాన్ని ప్రకటించాడు.

టిక్కెట్టు లేని ప్రయాణీకుల సంఖ్య పెరుగుదల

దక్షిణ మధ్య రైల్వేలో

హైదరాబాదు, మే 31

టిక్కెట్టులేని ప్రయాణీకులను, అలారం గొలుసు దుర్వినియోగాన్ని నిర్మూలించే చర్యలు తీసుకోవడం దక్షిణ మధ్య రైల్వే చేస్తున్న కృషిలో బాగంగా కేంద్రీకృత తనిఖీలను, న్యాయాధికార తనిఖీలను హెచ్చించారు.

గత యేడాది మార్చి నెలలో 67 తనిఖీలు జరగగా, ఈ యేడాది మార్చి నెలలో 110 తనిఖీలు జరిగాయి. ఇందువల్ల 60712 మంది టిక్కెట్టులేని ప్రయాణీకులు పట్టుబడ్డారు. గత యేడాది మార్చి నెలలో 50004 మంది టిక్కెట్టులేని ప్రయాణీకులు పట్టుబడ్డారు. అధిక ఛార్జీలు, తక్కువఛార్జీల క్రింద, దుసుం చిల్లింపని ప్రయాణీకుల సామాను క్రింద రు 4,58,621 మొత్తం వసూలుకాగా. గత ఏడాది మార్చి నెలలో రు 1,90 793 ల మొత్తం వసూలుఅయింది.

ఈ యేడాది మార్చి మాసంలో అలారం గొలుసును 707 సార్లు లాగారు. ఇందులో 699 సార్లు అనవసరంగా లాగారు. గత యేడాది మార్చి మాసంలో 440 సార్లు లాగారు. అందులో 432 సార్లు అనవసరంగా లాగారు.

ఏలూరులో దోపిడిలేకపోవడం చాలా ఎక్కువగా వున్నదని, పరిస్థితి ఎంత మాత్రమూ లేదని రాష్ట్ర రినిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు అన్నాడు.

పశ్చిమ జర్మనీ అత్యవసర అధికార బిల్లు

పార్లమెంటు దిగువ సభ ఆమోదం

బాన్, మే 30

విద్యార్థులు తీవ్రవతిరేకతనుకు గురవుతున్న అత్యవసర అధికారాల బిల్లును పశ్చిమ జర్మనీ దిగువసభ ఈ రోజు ఆమోదించింది.

ఈ బిల్లు తుది ఓటింగు జరుగుతుండగా పార్లమెంటు చుట్టూ పెద్ద ఎత్తున పోలీస్ కాపలా ఏర్పాటుచేశారు.

ఇక యిప్పుడీ బిల్లును పార్లమెంటుఎగువ సభ ఆమోదించవలసి వుంది. ఎగువ సభకూడా బిల్లును ఆమోదించితే, అమెరికా, బ్రిటన్,ఫ్రాన్స్ దేశాలకున్న రిజర్వుహక్కులు పోతాయి.

మార్క్సిస్టుపార్టీ కార్యదర్శివర్గానికి 4 గురి రాజీనామా

ఆంధ్రప్రదేశ్ లో

హైదరాబాదు, మే 31

రాష్ట్రమార్క్సిస్టుపార్టీ కార్యదర్శివర్గం నుంచి నలుగురు సభ్యులు రాజీనామా ఇచ్చినట్లు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

కార్యదర్శివర్గం పదవికి రాజీనామా చేసిన వారు శ్రీయుతులు టి. నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వెంకయ్య, దండ పుల్లారెడ్డి అని ఉగ్రవాదుల ప్రతినిధి దండ పుల్లారెడ్డి బ్లిట్జ్ విలేకరికి తెలిపాడు.

ఆంధ్రప్రదేశ్ మార్క్సిస్టుపార్టీలోని ఉగ్రవాదులు చైనా పోరణులను అనుసరిస్తున్నారని పొలిట్ బ్యూరో ఆరోపించిన మీదట పైవారు కార్యదర్శివర్గ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారని ఉగ్రవాదుల ప్రతినిధి ఒకరు తెలిపాడు.

దాదాపు ఒక నెలరోజుల క్రితమే రాజీనామాలు యిచ్చారు. అయితే ఆ రాజీనామాలను ఆమోదించినదీ, లేనిదీ ఇంకా తెలియలేదు.

కార్యదర్శివర్గంలో ఉగ్రవాదుల బలం ఎక్కువగా నున్నందున 7 గురు సభ్యులున్న కార్యదర్శివర్గాన్ని తొమ్మిదికి పెంచారని తెలియవచ్చింది.

4 గురు రాజీనామా యివ్వగా మిగిలిన వారు శ్రీయుతులు మోటూరి హనుమంతరావు, ఉద్దరాజు రామం, కానేటి మోహనరావు, నండూరి ప్రసాదరావు, గుంటూరు బసవయ్య.

రాష్ట్రకమిటీలో కూడ ఉగ్రవాదుల సంఖ్య ఎక్కువగా ఉన్నందువల్ల అధికార వర్గానికి చెందినవారిని 4 గురిని కమిటీలోకి నామినేట్ చేసినట్లు కూడా తెలియవచ్చింది.

కార్యదర్శి వర్గం నుంచి రాజీనామాచేసిన వీరు రాష్ట్ర కమిటీ సభ్యత్వానికి రాజీనామా చేయకపోవచ్చునని ఇంకా కొంతకాలం నిరీక్షించవచ్చునని తెలుస్తున్నది.

జూన్ 10 తేదీ లోపుగా విజయవాడలో రాష్ట్ర కమిటీ సమావేశంలో జరగనున్నది. ఆ సమావేశంలో ఉగ్రవాదులకు అధికార వర్గానికి మధ్య తీవ్రమైన ఘర్షణ జరుగవచ్చునని తెలుస్తున్నది.

అధికారవర్గం ఆందోళన

సిద్ధాంత, రాజకీయ సమస్యలపై భేదాభిప్రాయాలతో ప్రారంభమైన నేడు పార్టీ నిర్మాణ రంగంలోకూడ సంక్షోభం సృష్టిస్తున్న ఉగ్రవాదుల వైఖరిపట్ల రాష్ట్ర మార్క్సిస్టుపార్టీ అధికారవర్గ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కార్యదర్శి వర్గంలోని నలుగురు ఉగ్రవాదులు తమ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు వచ్చిన వార్తలపై అధికారవర్గ ముఖ్యుడు శ్రీ నండూరి ప్రసాదరావు మాకింతవరకు రాజీనామాల సంగతి తెలియదని వ్యాఖ్యానించగా, ఉగ్రవాదుల నాయకుడు శ్రీ దండ్ల పుల్లారెడ్డి తాము నెల క్రిందటే రాజీనామాలు యిచ్చిన విషయాన్ని ధృవపరుస్తూ, అని ఆమోదించనదీ, లేనిదీ మాత్రం తమకు తెలియదని పేర్కొనడం గమనార్హం.

అధికారవర్గ ముఖ్యులు ప్రసంగిస్తున్న బహిరంగ సభలో పార్టీ నాయకత్వంపై నిందాపూర్వక దూషణలతో నాడిన కరపత్రాలను పంచుతున్న పార్టీలో ఉగ్రవాదుల దుర్వర్తనపట్ల, ముఖ్యంగా యువజన, విద్యార్థి రంగాలకు చెందిన వార్డు సభ్యుల కార్యకలాపాల పట్ల శ్రీ ప్రసాదరావు ఆందోళన వ్యక్తం చేశారు.

వీరికి అధిక సంఖ్యాకులను పార్టీ తమ తానుభవం కాని, ప్రజాదరణలో వనఇతరం కాని లేదు. పార్టీ వాస్తవ పరిస్థితులతో నిమిత్తం లేకుండా వియత్నాంలో లాటిన్ అమెరికాదేశాలలో జరిగిన సామ్రాజ్యవాద పోరాటం భారతదేశంలో కూడ నిర్వహించాలని అడుగా పడుతున్నారని శ్రీ ప్రసాదరావు వ్యాఖ్యానించాడు.

ఎన్నికల చివరి వారంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో కార్యదర్శి వర్గంలో ఇద్దరిని, కమిటీలోకి 4 గురిని అదనంగా కో-ఆప్టు చేసుకోవడానికి నిర్ణయించవలసిందని ఆయన అన్నాడు.

ఈ విభేదాల మూలంగా గన్నవరం ఉపఎన్నికల సందర్భంలో పార్టీకార్యకలాపాలు కుంటుపడ్డాయని వచ్చిన వ్యాఖ్యలను ఖండిస్తూ "ఏప్రిల్ 1" జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంతోనే అభ్యర్థిని నిర్ణయించడం జరిగిందనీ ఎన్నికలలో ఉత్సాహంగా కలిసి పని చేస్తున్నారనీ శ్రీ ప్రసాదరావు చెప్పాడు.

ప్రజా రంగాలలో తగినంత అనుభవం సంపాదించడానికిగాను తాము పార్టీకి చెందిన యువజన, విద్యార్థి రంగాల ముఖ్యులను కొన్ని నిర్దిష్ట ప్రాంతాలలో తమ ఎదుట కేంద్రీకరించి పనిచేయించాలని రాష్ట్ర కమిటీ అదేశించిందన్నారు.

ఫ్రాన్స్ పరిణామాలు

(1 వ పేజీ తరువాయి)

ఆక్రమించుకు కూర్చున్నారు.

గత జనరల్ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాని దృష్ట్యా, ఇటలీలో కూడా ఫ్రాన్స్‌లో ఏర్పడినటువంటి సంక్షోభ పరిస్థితులు ఏర్పడవచ్చునని భయపడుతున్నారు.

పాకిస్థాన్ మధ్య చీలికలు తేవటానికి డిగోల్ ప్రయత్నం

తన ప్రభుత్వానికి ఎదురయిన ప్రమాదం నుంచి బయటపడటానికి, ఫ్రెంచి పాకిస్థాన్ మధ్య చీలికలు తెవటానికి డిగోల్ ప్రయత్నాలు ప్రారంభించాడు

తిరిగి ఎన్నికలు జరుపుతాను డిగోల్ చేసిన ప్రకటన ఈ లక్ష్యంతో చేసినదిగానే పరిశీలకులు భావిస్తున్నారు.

ఎన్నికల అనంతరం కమ్యూనిస్టేతర పాకిస్థాన్ ప్రభుత్వ స్థానానికి అవకాశం యిస్తానని ఆశ జూపి కమ్యూనిస్టులకు పాకిస్థాన్ మధ్య చీలికలు తేవాలని యత్నిస్తున్నాడు.

ఇలా వుండగా ఫ్రాన్స్ నుంచి పెద్దఎత్తున తరలిపోవడం, ప్రభుత్వం ఆంక్షలు విధించింది. విదేశీ మారకం వినియోగంపై ఆంక్షలు పెట్టింది.

జర్మనీలో సైన్యాలకు పిలుపు

పారిస్, మే 31

ప్రస్తుతం పశ్చిమ జర్మనీలోవున్న 60వేల ఫ్రెంచి సైన్యంలో సగభాగాన్ని స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు జరుగుతున్నట్లు బాన్‌లోని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

జర్మనీలోని ఫ్రెంచి దళాల అధిపతి జనరల్ మారీ, మరికొందరు ఫ్రెంచి సైనికాధికారులతోను, తర్వాత జరిపిన తదుపరి డిగోల్ సంప్రదింపు చేసినట్లుతెలుస్తోంది.

2 టాంక్ రెజిమెంట్లు జర్మనీ నిరాహక్షుడు దాటి ప్రాన్స్‌లో ప్రవేశిస్తున్నట్లు తాజావార్త.

అయితే ఈవార్త యథార్థంకాదని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి ఖండించాడు.

వామపక్ష ప్రభుత్వ స్థాపన జరగాలని పత్రికల పిలుపు

ఇలా వుండగా వెంటనే దేశంలో వామపక్ష ప్రభుత్వ స్థాపన జరగాలని ఫ్రెంచి పత్రికలన్నీ తమ సంపాదకీయాల ద్వారా పిలుపు యిచ్చాయి.

అధికారం డిగోల్ చేజారి పోయినట్లే నని పారిస్ ఫ్రెంచ్‌నియర్ దైలీ వ్రాసింది.

వెంటనే వామపక్ష జాతీయ ప్రభుత్వం ఏర్పడాలని పలు పత్రికలు కోరాయి. ఫ్రెంచి మెండీస్ - ఫ్రాన్స్ ప్రధానిగా నూతన ప్రభుత్వం ఏర్పడాలని సూచించాయి.

జాన్సన్ విచారం

డిగోల్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న పరిస్థితులపట్ల అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తన విచారాన్ని, ఆందోళనను వ్యక్తం చేశాడు. ఫ్రాన్స్‌లో సుస్థిరత ఉండటం అమెరికా ప్రజలకు, మిగతా ప్రపంచ ప్రజలకు ముఖ్యమని అన్నాడు.

"ఫ్రాన్స్ పరిణామాలను మేము జాగ్రత్తగా పరిశీలిస్తున్నాం. ఫ్రాన్స్ నాయకత్వం కొన్నివర్గాల తీసుకుంటున్నది. వాటిజయాపజయాలగురించి ఇప్పుడు ఏమీ ఊహాగానాలు చేయదలచడం లేదు" అన్నాడు

ఇటలీ ప్రొలిటేరియన్ పార్టీ ప్రకటన

ఫ్రాన్స్‌పట్ల సంఘీభావ సూచకంగా ప్రదర్శనలకు ఇటలీ కార్మికవర్గానికి కమ్యూనిస్టుపార్టీ యిచ్చిన పిలుపును బలపరుస్తూ కమ్యూనిస్టు అనుకూలమైన ప్రొలిటేరియన్ సోషలిస్టుపార్టీ నేడు ఒక ప్రకటన చేసినది. డీగోల్ ఎత్తుగడలను ఓడించడానికి ఫ్రాన్స్‌లోని ప్రజాస్వామిక శక్తులు జరిపే పోరాటాన్ని బలపరచడానికి యూరప్‌లో సాధారణ పోరాటాలు వ్యాప్తికి కార్మికవర్గం క్రియాశీల కార్యక్రమాలు కావాలని ప్రొలిటేరియన్ సోషలిస్టుపార్టీ తన ప్రకటనలో తెలియచేసి

"ఇది రెచ్చగొట్టే చర్య"

అంతర్యుద్ధానికి పిలుపు

కమ్యూనిస్టు,సోషలిస్టు నాయకుల ప్రకటన

పారిస్ మే 30

ఫ్రెంచి జాతీయ అసెంబ్లీని రద్దుచేస్తూ డిగోల్ చేసిన ప్రకటన "రెచ్చగొట్టే చర్య" అని నేడు జాతీయ అసెంబ్లీ కమ్యూనిస్టు గ్రూపునాయకుడు రాబర్ట్ బెలాంజర్ వ్యాఖ్యానించాడు. పౌర కమిటీలను నెలకొల్పాలని, డిగోల్ చెప్పడం ఆచరణలో నమ్మె వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేయడం తప్ప వేరుకాదు

ఇది 1920.24 సంవత్సరాల పరిస్థితులకు దేశాన్ని తీసుకెళ్ళినట్టుకుంటుంది అన్నాడు.

ఈ ప్రయత్నమైన ఫ్రెంచి ప్రజా ఉద్యమాన్ని "తిరుగుబాటు" గా ఎందకం ఫ్రెంచి ప్రజలను పూర్తిగా అర్థంచేసుకోకపోవడమే నని అన్నాడు. ప్రజాకీణ, ప్రజాంతర మాత్రపు ఉన్నది. ప్రజాక్షణాధారాహత్యం, ఇందుకనోళం ఎదుటివైపున ఉన్నది, శాంతి వాదులక్షక్షులపై పే ఉన్నది.

ఇది అంతర్యుద్ధానికి పిలుపు

"డిగోల్ రేడియో ప్రసంగం అంతర్యుద్ధాన్ని పురికొల్పేందుకుచేసిన ఒక విజ్ఞప్తి" అని ఫ్రెంచి సోషలిస్టు ఫెడరేషన్ నాయకుడు ఫ్రాంకోయిస్ మిటరాండ్ నేటి సాయంత్రం అన్నాడు

అందులో విరసుకుత్వ ధోరణి ఉన్నది. ఆ ధోరణి ప్రజల సహిందను, వారు స్వాతంత్ర్యాన్ని అణచి అణిచేస్తాడు. అని ఆయన అన్నాడు.

మానవ హక్కుల లీగ్ అధ్యక్షుడు రేమాయర్ మేయర్, "డిగోల్ ప్రసంగం ఒక నవాలు. ఒక బెదిరింపు అంతర్యుద్ధానికి పిలుపునంటిపో" అని వ్యాఖ్యానిస్తూ దక్షిణ వామపక్షాల సంఘటన కృత నిశ్చయమై దానికి సమాధానం ఇస్తాయన్నాడు.

ఈయన సోషలిస్టుపార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి.

దిగువ సభ రద్దు

ఫ్రెంచి జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ ఫౌచెట్ డెల్మాస్, అధ్యక్షుడు డీగోల్ ఆజ్ఞానుసారం నేడు పార్లమెంటు దిగువ సభను రద్దుచేస్తూ ప్రకటించాడు.

2 వ ప్రపంచ యుద్ధం అనంతరం ఈనాటివరకూ ఎన్నడూ లేనంత గందరగోళం మధ్య ఈ ప్రకటన చేయబడింది.

సైన్యాధికారులతో డిగోల్ మంతనాలు?

ప్రధాని పాంపిడో జాతీయ అసెంబ్లీలో భారత కాలమానం ప్రకారం రాత్రి 10 గంటలకు ప్రసంగిస్తారని ప్రకటించడంతో అసెంబ్లీ సమావేశమైన 3 నిమిషాలలో దానిని రద్దుచేస్తూ అధ్యక్షుడు ప్రకటించడంతో ప్రసంగం జరగలేదు.

డిగోల్ నిన్న మల్‌హౌస్‌కు వెళ్లడంలో అంతర్యం సైనిక కమాండర్లతో మంతనాలు జరపడంకోసమేనని తెలుస్తున్నది.

సైనిక ప్రధానాధికారులు ప్రకటించిన మద్దతువలనే డిగోల్ అంత ధైర్యంగా ఉండగలుగుతున్నారని పై సమాచారం తెలిసిన వర్గాలు తెలియచేశాయి.

"ఆయన ఈ పరిస్థితిని అత్యవసర పరిస్థితిగా ప్రకటించి సైన్యాలను ఉపయోగించుకొనవచ్చునని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

కానీ సభ ఎన్నికలు జూన్ 23; జూన్ 30 లోగాని లేక జూన్ 30; జూలై 7 న గాని జరగటానికి అనువుగా ఉంటుందని రాజ్యాంగ నిపుణులు భావిస్తున్నారు.

ఒక్క వారంలో 1537 మంది అమెరికన్ల వధ

సైగాన్, మే 31

గత వారంలో 1537 మంది అమెరికన్ సైనికులు యుద్ధంలో పోరాటంలో మరణించారు

ఇంతకు ముందెన్నడూ ఇంత పెద్దఎత్తున అమెరికా సైన్యాలకు నష్టం వాటిల్లలేదని సైగాన్‌లోని అమెరికా సైనిక కార్యాలయం వారన్నారు.

ఇప్పటికి వియత్నాం యుద్ధంలో చనిపోయిన అమెరికా సైనికుల సంఖ్య 24,000 అని వారన్నారు, మరో 1 లక్ష 22 వేల మంది గాయపడ్డారని చెప్పారు.

సైగాన్‌పట్టణానికి నైరుతి దిశలో కాంగ్ గిరిల్లాలు ఆదివారం పొదుగు సైగాన్ సైనిక ప్రతినిధి తెలిపాడు. అక్కడ తీవ్ర పోరాటం కొనసాగుతున్నది.

జాన్సన్ ప్రగల్భాలు

వియత్నాంలో అమెరికా పోరాడుతున్నది. అగ్నేయాసియాలో శాంతిస్థాపనకోసమని. సైనిక మార్గాలద్వారా అమెరికాను ఉత్తర వియత్నాం ఓడించలేదని తేలిపోయిందని గత వారాంతం కాన్సాస్ సిటీలో అన్నాడు.

ఇటీవల కమ్యూనిస్టులు వాడించినటు చెప్పబడుతున్న విషయాలు నిజంగా పాలించిన విషయాలు కావని, అదంతా వట్టి ప్రచారమేనని అన్నాడు.

సోవియట్ తీరంలో పెరుతున్న

మాస్కో, మే 30

గంటకు 160 కిలోమీటర్ల వేగంతో పెద్ద తుఫాన్‌గాలి ఈ రోజు నల్లసముద్ర తీరంలోని సోచీపట్టణాన్ని మరియు పరిసరాలలో, రేపు సోచి గిరికాక ఒకటి ధ్వంసమయ్యింది. ఆ నౌక సముద్రంలో మునిగిపోయింది నావికుల్ని అతికష్టంమీద రక్షించారు.

కంపాలా శాంతి చర్చలు విఫలం

కంపాలా, మే 31

నైజీరియా ఫెడరల్ ప్రభుత్వానికీ, తిరుగుబాటు బియాఫ్రా ప్రజలకి మధ్య కొద్ది రోజులుగా యిక్కడ జరుగుతున్న రాజీ చర్చలు విఫలమైనవి.

మా కాలాన్ని మేము యింకా వృథా చేసుకోదలచలేదు అంటూ బియాఫ్రా ప్రతినిధులు సమావేశం నుంచి బయటకు వెళ్ళిపోయారు

సోవియట్‌కు రైల్వేవాగన్ల సరఫరా

వివరాల తయారీకి గడువు పొడిగింపు

బొంబాయి, మే 30

భారత దేశంనుంచి సోవియట్ యూనియన్ 10 వేల రైల్వే వాగన్లను ప్రతిపాదనను కొనుగోలు చేసే విషయమై వివరమైన అంశాలను సమర్పించడానికి గడువును పొడిగించవలసిందిగా ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్‌ను కోరినట్లు తెలుస్తున్నది.

రైల్వే వాగన్లను కొనుగోలు చేసే ప్రతిపాదనను సోవియట్ ప్రధాని కొసిగిన్ భారత రిపబ్లిక్ దినోత్సవాలకు హాజరైన సందర్భంగా తెలియ చేశాడు.

అప్పటినుంచి సోవియట్ నిపుణులు భారత రైల్వే నిపుణులతో చర్చలు జరిపారు.

రష్యన్ భాషలో ఉన్న సమాచారాన్ని ఇంగ్లీషులోకి అనువదించడానికి కొంత వ్యవధి అవసరమని తెలుస్తున్నది.

సోవియట్ కు రైల్వేవాగన్ల సరఫరా

వివరాల తయారీకి గడువు పొడిగింపు

బొంబాయి, మే 30

భారత దేశంనుంచి సోవియట్ యూనియన్ 10 వేల రైల్వే వాగన్లను ప్రతిపాదనను కొనుగోలు చేసే విషయమై వివరమైన అంశాలను సమర్పించడానికి గడువును పొడిగించవలసిందిగా ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్‌ను కోరినట్లు తెలుస్తున్నది.

రైల్వే వాగన్లను కొనుగోలు చేసే ప్రతిపాదనను సోవియట్ ప్రధాని కొసిగిన్ భారత రిపబ్లిక్ దినోత్సవాలకు హాజరైన సందర్భంగా తెలియ చేశాడు.

అప్పటినుంచి సోవియట్ నిపుణులు భారత రైల్వే నిపుణులతో చర్చలు జరిపారు.

రష్యన్ భాషలో ఉన్న సమాచారాన్ని ఇంగ్లీషులోకి అనువదించడానికి కొంత వ్యవధి అవసరమవుతుంది.

భారత రాష్ట్రపతి యుగోస్లావియా పర్యటన

బెల్గ్రేడ్, మే 30

యుగోస్లావియాలో భారత రాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్ జరపనున్న పర్యటన ఉభయదేశాలమధ్య స్నేహం, సహకారాలను పెంపొందిస్తుందని నేడిక్కడ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

జూన్ 10 వ తేదీ నుంచి 5 రోజులపాటు భారత రాష్ట్రపతి యుగోస్లావియాలో పర్యటిస్తారు.

స్వతంత్ర పార్టీతో సఖ్యతకోసం

బి. కె. డి. యత్నం

పాట్నా, మే 31

భావ సామ్యతగల పార్టీల సమావేశం అంటూ, తాము ఏర్పాటుచేస్తున్న సమావేశానికి భారతీయ క్రాంతిదళ్ నాయకులు స్వతంత్ర పార్టీకి కూడా ఆహ్వానం పంపారు.

స్వతంత్రపార్టీ ఆధ్యక్షుడు ఆచార్య రంగాను, పార్లమెంటు సభ్యుడు మినూ మసానీని సమావేశం ఏర్పాటుచేసే సమావేశానికి రావలసిందిగా భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు మహామాయ ప్రసాద్‌సిన్హా కోరాడు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిగురించి బి. కె. డి నాయకులతో శ్రీ మసానీ చర్చలు జరుపుతున్నాడు.

కమ్యూనిజం పట్ల వ్యతిరేకత అనేది బి. కె. డి. స్వతంత్రపార్టీల మధ్యగల ఒక సామాన్యత అని అంటున్నాడు.

కమ్యూనిస్టుపార్టీ పట్ల వ్యతిరేకత అనే విషయాన్ని గట్టిగా ప్రచారంచేస్తున్న బి.కె.డి. కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ యస్. డి. ముజుందార్ స్వతంత్రపార్టీతో సహకారం కోసం తీవ్రప్రయత్నాలు చేస్తున్నాడు.

ఉత్తర భారతావనిలో త్రాగే నీటికి కటకట

అంటు వ్యాధులు ప్రబలే సూచన

న్యూఢిల్లీ మే 30

ఉత్తర భారత్‌లోని దాదాపు అన్ని పట్టణాలు, పల్లెలలోనూ త్రాగే నీటికొరత ఏర్పడినట్లు ఢిల్లీలోని పి. టి ఐ, వార్తా సంస్థకు దానికి సంబంధించిన అన్ని శాఖలనుండి వార్తలు వస్తున్నాయి త్రాగడానికి వీలులేని నీరు త్రాగడంవల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాద మున్నదని పరిశీలకులు భావిస్తున్నారు. రైల్వే వ్యాగన్లు, లారీలు, ట్రాక్టర్లద్వారా త్రాగే నీరును చేరవేస్తున్నారు. యూపీ గ్రామీణ ప్రాంతంలో మశూచివ్యాధి ప్రబలిపోయినట్టు వార్తలు అందాయి.

రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూలో కొంతభాగం, కాశ్మీర్‌లో నీటి కొరత ఇంకా తీవ్రంగా వుంది.

హిమాచల్ ప్రదేశ్‌లో విస్కీ తయారుచేసే సోలాన్ అనే పట్టణంలో వేసవి మొదలు వచ్చిన దాదాపు ఏడు వే

విశాలాంధ్ర

1968, జూన్ 1 శనివారం

అమెరికా మోసపు వైఖరి

ఉత్తర వియత్నాం - అమెరికా ప్రతినిధుల మధ్య ప్రాథమిక శాంతి చర్చలు పారిస్‌లో ప్రారంభమై సుమారు మూడు వారాలైనాయి ఏనా సాధించిన ప్రగతి శూన్యం.

ఉత్తర వియత్నాంపై బాంబుదాడులను నిర్నిబంధంగా, సంపూర్ణంగా అమెరికా నిలుపు చేయాలనేది ఉత్తర వియత్నాం ప్రభుత్వం వెలిబుచ్చుతున్న మొట్టమొదటి కోర్కె. ఆ తర్వాతనే ఇతర సమస్యలపై చర్చలు సాధ్యమని హానోయ్ ప్రభుత్వం పదే పదే స్పష్టం చేస్తూ వచ్చింది

ఈ కోర్కెను అమెరికా ఇంతవరకూ ఆమోదించలేదు ఉత్తర వియత్నాంలో 90 శాతంపై బాంబుదాడులను నిలుపుదల చేస్తూ మాత్రమే జాన్సన్ ఉత్తర్వు చేశాడు. ఆచరణలో అది సక్రమంగా అమలుజరగటంలేదు.

బాంబుదాడుల నిలుపుదల పథాన చర్చనీయాంశమని అమెరికా గూడా అంగీకరించినమీదటనే ఉత్తరవియత్నాం ఈ చర్చలకు సమ్మతించింది. ఇప్పుడు అమెరికా తనమాటను నిలబెట్టుకోక పేచీకోరు వైఖరిని అవలంబిస్తున్నది.

దక్షిణ వియత్నాంలో ఉత్తర వియత్నాం సేనలున్నాయని అంగీకరించాలని, ఇకముందు అట్టి సేనలను పంపబోనని ఉత్తర వియత్నాం ప్రభుత్వం మాటఇవ్వాలని హారిమన్ ఎదురువాదనలు చేస్తున్నాడు. అందుకు అంగీకరిస్తేనే, ఉత్తరవియత్నాంపై పూర్తిగా బాంబుదాడుల నిలుపుదల సాధ్యమంటూ బెదరిస్తున్నాడు.

అమెరికా ఇదే వైఖరిని కొనసాగించినట్లయితే పారిస్ శాంతి చర్చలు విఫలం కావటం తథ్యం.

ఉత్తర. దక్షిణ వియత్నాంలు అను విభజన కృతిమం. 1954 జెనీవా ఒప్పందాలు అమలు జరిగి ఉంటే ఈపాటికి వియత్నాం ఏకీకరణ శాంతియుతంగా జరిగిపోయి ఉండేది.

ఆ ఒప్పందాల ననుసరించి స్వేచ్ఛాయుత ఎన్నికలు జరగవలసి ఉండగా, ఆ పరిణామాన్ని అటంకపర చేందుకే దక్షిణ వియత్నాంలో కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పరచింది అమెరికా ఆ కీలుబొమ్మ ప్రభుత్వంచాటున వియత్నాం ప్రజలపై దురాక్రమణ యుద్ధాన్ని సాగిస్తున్నది అమెరికా.

అమెరికా దురాక్రమణదారు; దురాక్రమణకు గురౌతున్నవారు ఉత్తర దక్షిణ వియత్నాం ప్రజానీకం.

ఈ వాస్తవాన్ని తారుమారు చేయటానికి అమెరికా ప్రతినిధి ఇప్పుడు జెనీవా ఒప్పందాలంటూ ప్రస్తావిస్తున్నాడు ఆ ఒప్పందాలపై ఇతర అన్నిరాజ్యాలు సంతకాలు చేయగా, అమెరికా మాత్రమే సంతకం చేయ నిరాకరించిన వాస్తవాన్ని ప్రపంచ ప్రజలు విస్మరించలేరు. అదేవిధంగా అంతర్జాతీయకంట్రోలు కమిషన్‌ను పునరుద్ధరించాలనీ, నిస్సైనిక మండలాన్ని గౌరవించాలనీ అమెరికా చేసే వాదనలన్నీ కూడా మోసపు వాదనలు

జెనీవా ఒప్పందాలను నిజంగా గౌరవించే ఉద్దేశం అమెరికాకు ఇప్పటికైనా ఉన్నట్లయితే, మొట్టమొదటగా అది చేయవలసిన పని ఉత్తర వియత్నాంపై పూర్తిగా, బేషరతుగా బాంబుదాడులు నిలుపుదల చేయటం ఆ పిమ్మట రాజకీయ చర్చలకు సిద్ధపడటం ఇంతకు మినహా మరో మార్గంలేదు.

బాంబుదాడుల నిలుపుదల రాజకీయ చర్చలకు ప్రథమ చర్య అని ఈనాడు ప్రపంచ వ్యాపితంగా పెక్కు దేశాలు అమెరికాపై వత్తిడి చేస్తున్నాయి. తటస్థ దేశాల రాజ్యాధినేత లందరూ పదే పదే ఈ విషయాన్ని పునరుద్ఘాటిస్తున్నారు అమెరికాలో సైతం ఇందుకు ప్రజాభిప్రాయం సమీకృతమౌతున్నది. అమెరికా అధ్యక్ష పోటీలో పాల్గొంటున్న డెమోక్రటిక్ అభ్యర్థులు మెకార్థీ, కెనెడీలు ఇద్దరూ జాన్సన్ మోసపూరిత విధానాలను విమర్శిస్తున్నారు.

వియత్నాంలో సైనిక పరాజయాలు, ప్రపంచ ప్రజాభిప్రాయం వత్తిడి, వీటి ఫలితంగానే అమెరికా అసలు పారిస్ శాంతి చర్చలకు అంగీకరించింది, కాగా తిరిగి ఈనాడు ఆ చర్చలను భగ్నంచేయాలని చూస్తున్నది.

కనుక సామ్రాజ్య వ్యతిరేక శాంతిశక్తులు యావన్మందీ నేడు, తిరిగి అమెరికాపై పెద్దఎత్తున వత్తిడి తీసుకురావలసి ఉంది. ఉత్తరవియత్నాంపై బాంబుదాడులు వెంటనే నిర్నిబంధంగా నిలుపుదల చేయవలసిందిగా డిమాండ్ చేయవలసిన సమయం ఆసన్నమైంది ఉత్తరవియత్నాం జాతీయ శాసనసభకూడా ప్రపంచ ప్రజలకు ఈ విధమైన విజ్ఞప్తి చేసింది.

అమెరికా తన మొండివైఖరిని విడనాడేటట్లు ప్రపంచ శాంతి శక్తులు వత్తిడిచేయగలిగితేనే పారిస్ శాంతిచర్చలు జయప్రదం కాగలవు. అమెరికన్ సామ్రాజ్య వ్యతిరేక పోరాటంలో ఇదొక అంతర్భాగం.

భారత ప్రభుత్వం సైతం తన తటస్థాయింపును విడనాడి అమెరికా మొండివైఖరిని నిర్నిబంధంగా ఖండించాలని కోరుతున్నాము

అఖిలభారత విశ్వవిద్యాలయ శిబిరం - 2

లౌకిక ప్రజాస్వామ్య రక్షణకు వేదికగా యూనివర్శిటీ ఉద్యమం

మితవాద వర్గాల ప్రభావానికి లోనుకాకుండా అభివృద్ధికర శక్తులు ఆదినుండీ మెలకువ వహించవలసిన ఆవశ్యకత

ఆరు రోజుల తర్వాత ఆనంతరం అఖిల భారత విశ్వవిద్యాలయ అధ్యాపకుల, విద్యార్థుల శిబిరానికి వచ్చిన కేంద్ర యూనివర్శిటీల ప్రతినిధులు మే 24 వ తేదీన సమిష్టిగా తీసుకున్న ప్రతిజ్ఞలో "భారత దేశ బహుళ, సమగ్ర, ప్రజాస్వామ్య జీవన విధానాలను పటిష్టపరిచి లౌకిక రాజ్యాంగం మత సామరస్యాలను పరిరక్షించుతామనీ, ఉద్ఘాటించారు.

ప్రతిజ్ఞను శ్రీ గజేంద్రగాడ్కర్ చేయించారు.

ప్రతిజ్ఞ

"విద్యారంగానికి దేశానికికూడా ఆమోదయోగ్యంగా ఉండే రీతిని జాతీయ భాషా సమన్వయను హేతుబద్ధమైన పద్ధతిలో పరిష్కరించాలన్న" విద్యార్థుల వాంఛను ఈ ప్రతిజ్ఞలో పొందుపరిచారు.

స్వేచ్ఛాయుతమైన, సక్రమమైన, సంపూర్ణమైన తర్కపద్ధతి తమ స్వంత సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రతిజ్ఞలో పేర్కొన్నారు.

యూనివర్శిటీ కేంద్రాలను పాక్షిక రాజకీయాలకు వేదికలను కానియరాదు, రాజకీయ ప్రయోజనాలకు విద్యారంగాన్ని వాడుకోడానికి ఎవరికీ అవకాశం యివ్వరాదు కూడా ఇందులో ఉపహరించారు.

తాము నూటికి నూరుపాళ్ళు భారతీయులుగా ఎంచుకుంటూ - దీని పట్ల గర్వ, సమిష్టి జీవితాలలో సందర్భవంతంగా ఉంటామనీ ప్రతిజ్ఞలో తెలిపారు.

లోండాయి గవర్నర్ శ్రీ పి.వి. చెరియన్ ఈ తుది సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ విధంగానే ఈ యూనివర్శిటీ శిబిరాలను నడుపుతుండాలనీ అన్ని యూనివర్శిటీలు ఈ ఉద్యమాన్ని అభివృద్ధిచేసి ముందుకు తీసుకొని పోవాలనీ సమీపభవిష్యత్తులో తీర్మానించారు.

శ్రీ కె ఎమ్. మున్షీ అధ్యక్షులుగాను, శ్రీ గజేంద్రగడ్కర్ వైస్ అధ్యక్షులుగాను 13 మంది వైస్‌ఛాన్సలర్లు సభ్యులుగాను శిబిర కమిటీని ఎన్నుకున్నారు.

ఆరు రోజులు జరిగిన తర్వాతనే నివేదిక వివరణలు విస్తృత సమావేశంలో ఆమోదించబడింది

నివేదికలో అంశాలు

భారతదేశపరిస్థితి, సమగ్రతను నేడు దెబ్బతినకుండా ప్రమాదకరమైన జాతీయ దృక్పథంలోపల రాష్ట్రాంతీయతత్వం ప్రబలడం, భాషా రాష్ట్రాలు ఏర్పడటం. ప్రజలలోని కొన్ని వర్గాలలో వ్యాపించిన నిరాశాపూరిత దృక్పథం. ఆదికారంకోసం చౌకబారు పద్ధతులలో తమ్ము లాడుకొంటున్న బంధీహీన రాజకీయ నాయకత్వం. ఆర్థిక హెచ్చుతగ్గులున్న వివిధతరగతులు, ఆర్థికాభివృద్ధిలో ప్రాంతీయ అసమానాభివృద్ధి మున్నగువాటిని పేర్కొన్నారు.

ఇందుకు నివారణోపాయాలుగా నివేదిక ఈ సూచనలు చేసింది.

దేశంలోని వివిధ ప్రాంతాల గురించిన సమాచారాన్ని విస్తరింపజేయడం, అధ్యాపకుల, విద్యార్థుల ఆదాన ప్రదానాలు. వివిధ రాష్ట్రాల అధ్యయన తరగతులు ప్రాంతీయ తత్వాలను రేకెత్తిస్తున్న "నేనే" అన్న తరగణాలను పెడగుడులను అరికట్టడం. మున్నగునవి.

కంద ద్రవణోద్యోగులకు ప్రాంతీయ రాష్ట్రాలు నేర్చుకోవాలన్న నట్టు పట్టకూడదని నివేదికలో సూచించారు.

విద్యార్థుల్లో 'అశాంతి'

విద్యార్థుల్లో అశాంతి నేడు ప్రపంచ వ్యాపితంగా సంభవించిన పరిణామమని నివేదిక స్పష్టంచేసింది.

కాలాతీతంచెందిన విద్యావిధానం, విషయ పరిజ్ఞానం సమకాలీన అధ్యాపకుల, విద్యార్థులకు ఉద్యోగావకాశాలు లేకపోవడం, పదవీ రాజకీయ ప్రేరేపితమైన రాజకీయ వేదికల తేనుకానీ పోకడం మున్నగునని నేడు విద్యార్థిలోకంలో అశాంతికి కారణాలని నివేదిక పేర్కొంది.

విద్యార్థులు, రాజకీయవేత్తలు కూడా సత్యాగ్రహ ఆయుధాన్ని సూర్యనిమోగ పనుస్తున్నట్లు నివేదిక అభిప్రాయపడింది.

తప్పుతప్పే పాలన ప్రజాస్వామిక జీవన విధానానికి ప్రమాదకరమని ఎత్తిచూపుతూ నివేదిక ఆమోదించారు.

విద్యార్థుల తప్పుడు పద్ధతులను అనుసరించడంతో నిరాశించడానికి, మంచి లైబ్రరీలను లేబొరేటరీలను నెలకొల్పాలనీ, సమర్థులయిన అధ్యాపకులను నియమించాలనీ విద్యా విధానం ప్రయోజనాత్మకంగాను, లక్ష్యపద్ధతి కల్గినట్టిదిగాను రూపొందించాలనీ నివేదిక సూచించింది.

ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యం, సోషలిజం గురించి నివేదిక ఈ విధంగా తెలిపింది. "ప్రజాస్వామ్యం అనుపదంగా అనులుజరగాలంటే లౌకిక రాజ్యాంగ దృక్పథం అవలంబించాలి మైనారిటీ వర్గాలలో విశ్వాసం పెంపొందించాలి"

ప్రజాస్వామ్యం, లౌకికరాజ్యాంగాలను బలపరచాలంటే, ఎన్నికలలో ప్రస్తుతం జరుగుతున్న అవినీతిని తొలగించడానికి గాను ఎన్నికల పద్ధతిని తగు విధంగా సవరించాలనీ, పార్టీ ఫిరాయింపులను నిరుత్సాహపరచాలనీ, కుల, మత పార్టీలను నిషేధించాలనీ విద్యా విధానాన్ని పటిష్టం చేయాలనీ నివేదిక సూచించింది.

పాఠ్యాంశాలను ఆధునిక మెరుగుపరిచాలనీ, పట్టణం చేయాలనీ, వేటి మేరకు వాణిజ్యకరణానికి అనుగుణ్యంగా సాంకేతికకోరణులకు అనుకూలంగా అభివృద్ధి చేయాలనీ సూచించారు. స్థానిక అవసరాలకు కావలసిన నిపుణులకు పరిశ్రమలకు దేశ సంపదకు ఒకేరకమైన కోర్సులు ప్రవేశపెట్టాలనీ. విద్యాలయాల్లో ఒకేరకమైన పద్ధతిలో ఉండాలనీ సూచించారు.

"పాక్షిక రాజకీయాలు - యూనివర్శిటీ" అన్న అంశంపై నివేదికలో యూనివర్శిటీ స్టాఫ్ యిమాలకాంలో ఈ పాక్షిక రాజకీయాలు గోదరించుతున్నవని పేర్కొన్నారు. వైస్‌ఛాన్సలర్లు ఇతర కార్య నిర్వాహకులు మున్నగువారి ఎంపిక, నియామకాలను అందుకు అర్హమైన విద్యాసంస్థ లేనందువలనే అంత కనుగుణ్యంగా యూనివర్శిటీ పట్టాలు, నిధులను ఉండాలని అన్నారు.

యూనివర్శిటీ విద్యార్థులు సమస్యను పూర్తిగా కేంద్ర రాష్ట్ర ఉమ్మడి సమస్యగా ఉంచాలనీ కేంద్ర సమత్వ యూనివర్శిటీల వలనే రాష్ట్ర యూనివర్శిటీలకుకూడా వాటి అభివృద్ధి నిమిత్తంలోను యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

అధ్యాపకులను - విద్యార్థులను ఒకే మేడ కిందకు తీసుకొనివచ్చే యిటువంటి శిబిరాలు దేశంలో వత్తిడిక్కత పెంపొందడానికి తమ యుక్తం కావాలని ప్రతినిధులందరూ ఏక గీవంగా అభిప్రాయపడ్డారు.

యూనివర్శిటీ ఉద్యమం

శ్రీ గజేంద్రగాడ్కర్ ఈ శిబిరం గురించి ముందుగా తేనిన పత్రికా గోష్ఠిలో ఈ శిబిరం యూనివర్శిటీ ఉద్యమానికి నాంది కావాలని అన్నారు. ఈ ఉద్యమానికి రెండు లక్ష్యాలున్నవనీ ఒకటి విద్యార్థి సమస్యలపరిష్కారం కోసం విద్యార్థులు అక్కున్నత శిఖరాలను అందుకునేటట్లు చేయడం. రెండవ విద్యావంతులైన వారి మనస్సులలో దేశ ప్రయోజనాలను హత్తుకునేటట్లు చేయడం అని అన్నారు.

ఇందులకై అధ్యాపకులు విద్యార్థులు వీరు ఇరువురూ కలసి ప్రజలతోను రాజకీయరంగం కలిసి వారితోను నిరంతర తర్కాలు జరిపేటట్లని అన్నారని అన్నారు.

శిబిరం ప్రారంభంలోను, ముగిసిన సందర్భంలోను నిర్వాహకులు ప్రకటించిన లక్ష్యాలు. శిబిరంలో అధ్యాపకులు విద్యార్థులు కూడిన తర్కాలు వీటిలోట్టి చూచినప్పుడు ఇటువంటి శిబిరాలు ఎరన్నంగా అవసరాలు తెలుకోవడానికేగాక మేధావులందరు దృష్టిని నేటి జాతీయ సమస్యలవైపు మళ్ళించడానికి ఉపకారకంగా ఉంటాయనడంలో సందేహం లేదు.

ముఖ్యంగా జాతీయ సమైక్యతకు ముప్పు తెస్తున్న సంకుచిత ధోరణులను ప్రాంతీయ తత్వాలను ఎదుర్కొని నిర్మూలించాల్సిన కర్తవ్యాన్ని మేధావివర్గం ముందుండడానికి ఈ శిబిరం ఉపకారి పడింది.

నేటి విద్యార్థిలోకంలో కానవస్తున్న అశాంతికి, అసంతృప్తికి కారణాలేమిటో గూడా తర్కాల సందర్భంలో చాలా వ్యక్తమైనాయి. అంతమాత్రానికే పరిష్కారాలేమిటో హేతుబద్ధమైన మార్గం మాత్రం జరిగింది తగు నిర్మాణాత్మకమైన సూచనలు కూడా చేయబడినాయి.

శ్రీ మున్షీ పాత్ర

జాతీయసమైక్యతా వేదికలో (నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిల్‌లో) స్వతంత్ర పార్టీ నాయకుడు, మితవాద పోకడలు కల శ్రీ కె. యమ్ మున్షీ, ఆయన అధ్యక్షతన నడుపబడుతున్న భారతీయ విద్యా భవన్ ప్రధాన పాత్ర వహించాయి. జాతీయసమైక్యత కోసం ప్రజల తత్వాలను వ్యతిరేకంగా కృషి చేస్తున్న ఇంకా అనేక సంస్థలు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అఖిల భారత టీచర్స్ ఫెడరేషన్ తదితర సంస్థలు దేశంలో ఉన్నాయి. గాంధీ స్మారకనిధి సంస్థ వారికి రామకృష్ణ మిషన్ సంస్థలు ముస్లిం వారికి తంజావూరు వైద్యకళాశాలలో పనిచేస్తున్న వారికి ఉపాధ్యాయ సంస్థలు కూడా పాల్గొని ఉపయోగపడే విధంగా ఈ శిబిరం ఉపకరించి పడింది.

పాక్షిక రాజకీయాలకు చెందని రాజకీయ వేత్తలను మాత్రమే పిలవాలని శిబిర నిర్వాహకులు భావించారు. శిబిరం తర్వాతనూ శిబిరానికి వచ్చిన ప్రతినిధులు ఎక్కువ కాలం పై దేశంలోని వివిధ రాజకీయ పక్షాల వారి అభిప్రాయాలను తెలుసుకోవడానికి కూడా అవకాశాలను విద్యార్థులకు అవకాశం యిచ్చి ఉండాల్సింది. ఈ రాజకీయవేత్తలు శిబిరానికి వచ్చి ఉపన్యాసాలు యిచ్చినంత మాత్రాన వారిలో పాక్షికరాజకీయాలు ప్రవేశించాయని అనుకుంటే అది స్వేచ్ఛకో నిష్పక్షపాత దృష్టికో అన్న దృక్పథాలు తెలుపుకోడానికి విద్యార్థులకు అవకాశం నిరాకరించడమే అవుతుంది.

మితవాద ధోరణులు

శ్రీ మున్షీ స్వతంత్ర పార్టీ నాయకులు అయిన ప్రసంగంలో నేటి విద్యార్థి లోకంలో పేర్కొన్న "అశాంతి" వెనుకను కేవలం అశాంతియే కనిపిస్తుంగా చిత్రించారు దేశ ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమస్యలపై పోరాటాల్లోను సామ్యవాద వ్యతిరేక పోరాటాల్లోను, శాంతికోసం జరిగే పోరాటాల్లోను, నేడు ప్రపంచంలోనూ విద్యార్థులు జరుపుతున్న పోరాటాల్లోను, అగ్రగణ్యపాత్రను శ్రీ మున్షీ తప్పుగా చిత్రించి ఇవి విద్యార్థులను శక్తియుక్తులను దుర్వినియోగపరచుకోవడమేనని యీ సదస్సు వారు.

శ్రీ మున్షీ అభిప్రాయాలనే ఎదిగినవారికి తీసుకోవలసివస్తే భారత స్వాతంత్ర్యోద్యమంలో విద్యార్థులు పాల్గొన కూడదు. నేడు ఆసియా, ఆఫ్రికా దేశాల్లోను, యూరపు దేశాల్లోను, అమెరికాలోను యుద్ధానికి వ్యతిరేకంగా శాంతికోసం, సాంఘిక న్యాయం కోసం విద్యార్థులు జరుపుతున్న పోరాటాల్ని టిని నిరుత్సాహపరచరాని

చరిత్ర గతిని తెలిసిన్న ఎవరూ ఈ మూర్ఖపు వాదనలు చేయరు ప్రజా పీడకులు ప్యూడ్రిపరవర్గాలు, సామ్రాజ్యవాదులు మాత్రమే విద్యార్థులపై యిటువంటి ఆరోపణలు వేస్తారు.

అందుచే ఈ శిబిర నిర్వాహకులు, కొందరు శిబిరం తర్వాతపోల్చిన్నగొందరు విశాల జాతీయ ప్రయోజనాలకోసం పనిచేస్తున్నారు విద్యార్థులు రాజకీయ పోరాటాలకు పాల్గొనడానికి వ్యతిరేకులని స్పష్టపరుస్తుంది. ఇది అభివృద్ధి నిరోధక శక్తికి అనడం నిస్సందేహం.

దైనందిన జీవితంలో విద్యార్థులకు సంబంధిత పాక్షిక రాజకీయాలకు కేంద్రాలు కాకూడదని, వివిధ రాజకీయపక్షాల ప్రాతిపదికపై విద్యార్థి ఫెడరేషన్ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అఖిల భారత టీచర్స్ ఫెడరేషన్ తదితర సంస్థలు దేశంలో ఉన్నాయి. గాంధీ స్మారకనిధి సంస్థ వారికి రామకృష్ణ మిషన్ సంస్థలు ముస్లిం వారికి తంజావూరు వైద్యకళాశాలలో పనిచేస్తున్న వారికి ఉపాధ్యాయ సంస్థలు కూడా పాల్గొనేటట్లు ఉపకారకంగా ఉండేటట్లు శిబిరాన్ని విశాలపరచి పటిష్టపరచి

రేడియో

అదివారం జూన్ 2
శక 1890 ★ జ్యేష్ఠ 12

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం (ప్రసారవిశేషాలు) 6.10 కిరణజన్య సూర్యస్తుతి. ఆధ్యాత్మరామాయణ కీర్తనలు 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి. 6.50 వాద్య సంగీతం: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ - నీవియర్లకు: 7.30 అమర వాణి: 7.45 హిందీపాఠం: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 బొమ్మరిల్లు: 9.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 హై. రిలే: 1.30 అం. వా: 1.40 హిం.వా. 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన - ప్రసార సమాప్తి.

3.00 'లిల్లి ప్రేమ'- హై. రిలే: 4.15 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 'తింటే కలిగితే కంద కలదు' - రూపకము: 6.45 వెలుగుబాట: 7.00 తె. వా: 7.15 వంట సీమలు: 7.45 సరస వినోదిని: 8.00 చిత్ర తరంగిణి - పిల్లల సంగీతం: 8.15 తెలుగు భక్తి సి. పి. బ్రౌన్ జ్ఞాపక సేవ. ప్రసంగం: 8.25 విరాజ సంగీతం: 8.30 పుదుకోటై ఆర్. కృష్ణమూర్తి - వీణ: 9.00 అం. వా: 9.10 ఫిల్లి నుండి రిలే: 9.30 ఆంగ్లమున: 10.00 హై. రిలే: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం-మంగళధ్వని - కార్యక్రమవివరణ: 6.40 అం. వా: 6.45 భక్తి కిరణజన్య: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 అమర వాణి: 7.45 స్తుతిమాల: 7.55 సూక్తి ముక్తావళి: 8.00 అం. వా: 8.15 హిం. వా 8.30 వోలేటి వెంకటేశ్వర్లు - గ్రాంథం: 9.30 వాతావరణ సూచన - సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 రంగవలి: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - చిత్రసీమ: 2.15 బాల వినోదం: 3.00 'లిల్లి ప్రేమ' - సంక్షిప్త శబ్ద చిత్రం: 4.15 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.25 ముఖ్యప్రకటనలు - విరాజ సంగీతం: 6.30 వ్యావసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట: 7.30 చిత్రసీమ: 7.45 ప్రజల మన నృత్యములో మార్పు ప్రసంగం: 7.55 విరాజ సంగీతం: 8.00 ఆంగ్లసంగమము: 8.15 ఈ మాసపుపాట: 8.20 నగర వాణి: 8.30 చిత్రసీమ: 9.00 అం. వా: 9.15 ఫిల్లి నుండి రిలే: 9.30 ఆంగ్లమున: 9.45 వి. సరస్వతి - వీణ: 10.30 అం. వా: 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన - జనగణమన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.55 నుండి రా॥ 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

233 మీ (1000 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 చిత్రవథి: 2.10 ఉ. వా: 2.20 సుగం సంగీత: 2.30 బర్సోకేలియే: 3.00 ప్రసార సమాప్తి.

7.30 నర్తన - కదంబ కార్యక్రమం (హిందీ): 8.00 పాశ్చాత్య సంగీతం: 8.30 సరస్వతీబాబ్ - బయోర్: 9.00 చిత్రవథి: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.57 వందేమాతరం, మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 ఇతిహాసాలు: 7.30 చిత్రగానం: 8.00 అం. వా: 8.15 వి. వి. రావన్: 8.45 అభినందన: 9.30 కళారంగము: 10.00 హిందూస్థాని: 10.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 అఖిలభారత నాటక కార్యక్రమం: 3.00 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలో సై)

[నా॥ 5.30 నుండి 6.05 వరకు
60.98 మీటర్లపై గూడా]

